www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 1 నవంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



అభివృద్ధి పనులకు కార్యాచరణ : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని పనిచేయాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అధికారులను సూచించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్లో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై వైద్యారోగ్య శాఖ, విద్యాశాఖ, ఐసిడిఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న పది నుంచి 19 సంవత్సరాల వయసు గల విద్యార్థినులకు రక్త పరీక్షలు చేసి రక్తహీనత ఉన్నవారిని గుర్తించి, హిమోగ్లోబిన్ శాతం పెరిగేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, ట్రైనీ కలెక్టర్ సంజన సింహ, డిఆర్డిఏ పీడీ సాంబశివారెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పెంచలయ్య, రాష్ట్రీయ బాలల సమితి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్, డిఐఒ గంగా భవాని, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, ఆర్ ఐ ఒ శ్రీనివాసరావు ఉన్నారు.

హామీలను అమలు చేయాల్సిందే..!

సంయుక్త కిసాన్ మోర్చా - 28, 29 తేదీల్లో మహాధర్నా

మాట్లాడుతున్న వడ్డే శోభానాద్రీశ్వరరావు

ప్రజాశక్తి-నెల్లూరు

వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేసే సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించరాదని డిమాండ్ చేస్తూ ఈనెల 28,29 తేదీల్లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించ తలపెట్టిన మహాధర్నాకు రైతులు, కార్మిక, కర్షకులు హాజరై జయప్రదం చేయాలని నాయకులు పిలుపు నిచ్చారు. మంగళవారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో కిసాన్మోర్చా ఆధ్వర్యంలో రైతు, కార్మిక సంఘాల సదస్సు నిర్వహించాయి. ఈ సదస్సుకు మాజీ పార్లమెంట్ సభ్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, కేశవరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సదస్సుకు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చిరసాని కోటిరెడ్డి అధ్యక్షత వహించారు. వడ్డే శోభనాద్రీశ్వరరావు , కేశవరావు మాట్లాడుతూ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లిలో నిర్వహించిన 13 మాసాల రైతాంగ ఉద్యమానికి కార్మికవర్గం సైతం మద్దతిచ్చిందన్నారు. ఏడాదికి పైగా రైతాంగం చేసిన పోరాటం వల్లనే కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని ప్రయత్నించిన వ్యవసాయ నల్ల చట్టాలను వెనక్కు తీసుకుందన్నారు. ఆ సమయంలో కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. ఆ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు, కార్మిక యూనియన్లు సంయుక్తంగా విజయవాడలో రెండు రోజుల పాటు మహాధర్నా నిర్వహిస్తున్నాయన్నారు. జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు , వడ్డే హనుమారెడ్డి, మూలి వెంగయ్య, పి.శ్రీరాములు, చంద్ర రాజగోపాల్, తుళ్లూరు గోపాల్, జి.లక్ష్మిపతి, లక్ష్మణరెడ్డి, సునీత, ఏటూరు శ్రీనివాసులరెడ్డి, షానవాజ్, సిఐటియు నాయకులు కె.అజయ్ కుమాలు పాల్గొని ప్రసంగించారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

నెల్లూరు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల పట్ల ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే అవి అరికడతాయని, వాటిని అరికట్టేందుకు అవకాశ ముందని, ఆ మేరకు జిల్లాలో ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ యం. హరి నారాయణన్, అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో బాల్యవివాహాల నివారణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం కలెక్టర్ హరి నారాయణన్ నిర్వహించారు. నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, అసిస్టెంట్ కలెక్టర్ సంజనా సింహ, డిఆర్ఓ లవన్న, ఆర్డీఓ మాలోల, డీఆర్డిఏ, మెప్మా పీడీలు సాంబశివా రెడ్డి, రవీంద్ర, డిఈఓ, గంగా భవాని, అడిషనల్ ఎస్.పి ప్రసాద్, ఐసీడీఎస్ పిడి మందా రాణి, డీఎంహెచ్ఓ డా. పెంచలయ్య, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి విజయ్ వినీల్ కుమార్, చైతన్య జ్యోతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీనివాస రావు, డిసిపిఓ సురేష్ ఉన్నారు.

పాలస్తీనాకు సంఘీభావంగా ప్రదర్శన

నెల్లూరు :రైతు కూలీ సంఘం(ఆం.ప్ర), అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య ఎఐఎఫ్టియు(న్యూ) ఆధ్వర్యంలో పాలస్తీనా సంఘీభావ ప్రదర్శన జరిగింది. ప్రదర్శన గాంధీబొమ్మ సెంటర్ నుంచి ప్రారంభించి ఎసి బొమ్మ, సుందరయ్య విగ్రహం మీదుగా తిరిగి గాంధీ బొమ్మ సెంటర్ వరకు నిర్వహించారు. ప్రదర్శన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి జి. సునీత మాట్లాడారు. గాజాలో, మహిళలను, పిల్లలను చంపుతున్నారని- ప్రజా నివాసాల పైనే గాక ఆసుపత్రుల పై కూడా బాంబులు పేల్చివేతకు ఇజ్రాయిల్ పాల్పడుతుందని తీవ్రంగా ఖండించారు. ఎఐఎఫ్టియు(న్యూ) జిల్లా నాయకులు ఎల్ లక్ష్మిరెడ్డి, ఎఐఎఫ్టియు(న్యూ) జిల్లా కార్యదర్శి జె.కిషోర్ బాబు మాట్లాడారు. రైతు కూలి సంఘం నాయకులు వి.వి. రమణయ్య, ఆర్. సుబ్బరాయుడు ఏఐఎఫ్టియు(న్యూ) నాయకులు పి. యానాదయ్య ,పి. శరవణన్,స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి పి. కొండమ్మ పాల్గొన్నారు.

అన్నదమ్ముల్లా కలిసి పనిచేద్దాం..!

టిడిపి, జనసేన నేతలు భేటి

ఐక్యతా అభివాదం చేస్తున్న టిడిపి, జనసేన నాయకులు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి జెడిపి, జనసేన పార్టీల నేతలు, కార్యకర్తలు అన్నదమ్ముల్లా కలిసి పనిచేయాలని ఇరుపార్టీల నేతలు నిర్ణయించారు. మంగళవారం నగరంలోని జెబిఆర్ కళ్యాణ మండపంలో ఇరు పార్టీల జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షత వహించారు. రానున్న ఎన్నికల్లో ఇరుపార్టీల ఎలాంటి విభేదాలు లేకుండా కలిసి పనిచేయాలని కోరారు. టిడిపి సమన్వయకర్త మాజీ మంత్రి అమర్నాథ్రెడ్డి, జనసేన పార్టీ సమన్వయకర్త పితాని బాలకృష్ణ వ్యవహరించారు. రానున్న రోజుల్లో అధికారపార్టీ ఆగడాలు ఎక్కువైనాయని వాటిని తిప్పి కొట్టాలన్నారు.అక్రమ కేసులు పెట్టి నాయకులను భయభ్రాంతులు చేయడానికి చూస్తారని ఇరుపార్టీల నేతలు తిప్పికొట్టాలన్నారు. ఎక్కడ అరెస్ట్ చేస్తే పోలీసుల ముందు నేతలంతా కూర్చోవాలన్నారు. ఇరుపార్టీల మధ్య విభేదాలు సృష్టించే పనిచేస్తారని, దీనిని తిప్పి కొట్టాలన్నారు. టిడిపి తరుపున ఆ పార్టీ పోలిట్బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి, పొంగూరు నారాయణ తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహ యాదవ్, వెంకటగిరి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి వేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ కేంద్ర మంత్రివర్యులు పనబాక లక్ష్మి వెంకటగిరి, ఉదయగిరి, గూడూరు, సూళ్లూరుపేట, కావలి నియోజకవర్గం ఇన్చార్జిలు కురుగొండ్ల రామకృష్ణ బొల్లినేని రామారావు, పాశం సునీల్ కుమార్, నెలవల సుబ్రహ్మణ్యం, మాలేపాటి సుబ్బానాయుడు, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చంచల్ బాబు యాదవ్, రాష్ట్ర కార్య దర్శులు కంభం విజయరామిరెడ్డి, బొమ్మి సురేంద్ర, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు జడ్ శివప్రసాద్, పాల్గొన్నారు. జనసేన పార్టీ తరుపున చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, వేరులపాటి అజయ్ కుమార్, దుగ్గిశెట్టి సుజయ్ బాబు, కొట్టే వెంకటేశ్వర్లు, సుందర్ రామిరెడ్డి, కష్ణారెడ్డి, గుణుకుల కిషోర్, శ్రీమంతుల కిషోర్, పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలకు ప్రణాళికలు సిద్ధం : కలెక్టర్

సమీక్షిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుబడికి ప్రణాళికలు సిదధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు కలెక్టర్ ఎం .హరినారాయణన్ సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా త్రాగునీటి సరఫరా, పంటల సీజన్లో తీసుకోవలసిన చర్యలు, ప్రత్యామ్నాయ పంటల కార్యాచరణ తదితర అంశాలపై ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. సాగునీటి లభ్యత, వర్షాభావ పరిస్థితులను దష్టిలో పెట్టుకుని రైతులకు మేలు చేయడానికి ఆలోచన చెయ్యాలని నీటి పారుదల, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఒకవేళ దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడితే ఎలా ఎదుర్కోవాలో తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రైతులను ఏ విధంగా ఆదుకోవాలో ఆలోచన చేయాలన్నారు. భూములను బట్టి మండలాల వారీగా పంటల ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు .రైతులతో సమావేశం నిర్వహించి నీటి లభ్యతను బట్టి పంటలు వేసే విధంగా రైతులలో అవగాహన కల్పించాలన్నారు. ఇరిగేషన్ యస్ ఈ కష్ణమోహన్, సోమశిల ఎస్. ఈ వెంకటరమణారెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ విభాగం ఎస్ఈ రంగ ప్రసాద్, తెలుగంగ ఎస్. ఈ, హరి నారాయణ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు,జెడ్పి సీఈఓ చిరం జీవి ఉన్నారు.

ఇందిరా గాంధీకి నివాళి

నెల్లూరు :భారత మాజీ ప్రధాని కీర్తిశేషులు ఇందిరాగాంధీ వర్ధంతి సంధర్భంగా నవాబుపేట కూడలి వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ కమిటీ ఛైర్మన్, జిల్లా డిసిసి అధ్యక్షులు చేవూరు. దేవకుమార్ రెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ ఇందిరాగాంధీ, ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటూ నినాదాలు చేస్తూ నివాళులర్పించారు. జిల్లా మైనార్టీ అధ్యక్షుడు షేక్.ఫయాజ్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పప్పర్తి.గణేష్ బాబు,నగర యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగిరెడ్డి.రాజేష్ రెడ్డి,మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్.ఫజులుద్దీన్,షేక్. మున్నా,ఆరవ.దాసు ఉన్నారు.

యథేచ్ఛగా మట్టి తరలింపు

ప్రజాశక్తి-గుడ్లూరు : మండలంలోని స్వర్ణజపురం చెరువులో జెసిబి సహకారంతో ఎర్రమట్టిని గత వారం రోజులుగా ట్రాక్టర్లతో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని రాత్రింబవళ్లు తరలిస్తున్న అధికారులు పట్టిం చుకోవడంలేదని గ్రామస్తులు విమర్శించారు. మట్టిని తరలించేందుకు భారీ గోతులు తవ్వి ఇష్టను సారంగా వ్యవహరిస్తు న్నారని గ్రామస్తులు తెలిపారు. పొలాలని ప్లాట్లుగా మార్చి అమ్ముకునేందుకు ఈ మట్టిని ఉపయోగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మేలు రకం గ్రావెల్ మట్టి ఇక్కడ దొరకడంతో ఈ మట్టి దగ్గరకి వచ్చింది రాజకీయ పలుకుబడి ఉపయోగించి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చక్రం తిప్పుతూ చెరువు మట్టితో లక్షలు సంపాదిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అక్రమ తరలింపును అడ్డుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

గృహ నిర్మాణాలు పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణ పరిధిలోని ఉప్పు చెరువు దగ్గర నిర్మించిన జీ ప్లస్ త్రీ గృహాలను ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. నవంబర్ 3వ తేదీన జీ ప్లస్ త్రీ గహాలను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్న నేపథ్యంలో ఎంఎల్ఎ జీ ప్లస్ త్రీ గహాలతో పాటు ఏర్పాట్లను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఎస్ఇ ఎం చిన కోటేశ్వర రావు, చున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ ఉన్నారు.

సామాజిక సాధికారత గురించి

మాట్లాడే హక్కు వైసిపికి లేదు..

ప్రజాశక్తి-కందుకూరు :వైసిపి చేస్తున్న సామాజిక సాధికార బస్సుయాత్రను అడ్డుకొని తీరుతాం. మ మ్ములను ఆపగలిగే దమ్ము , ధైర్యం వైసిపి జిల్లా కార్యదర్శి చీమల రాజాకు ఉందా అని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గోచిపాతల మోష్ సవాల్ విసిరారు. 2001 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆయన ఎంపిటిసి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటువేసి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన నువ్వా తన గురించి మాట్లాడేది అంటూ ఎద్దేవా చేశారు.కందుకూరు నియోజకవర్గంలో ఎస్సీ , ఎస్టీ , బీసీ ,మై నార్టీలకు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత లేకపోతే ఎమ్మెల్యే తో మాట్లాడే దమ్ము , ధైర్యంలేని నువ్వా సామాజిక సాధికారత గురించి మా ట్లాడేది అంటూ విరుచకపడ్డారు. సామాజిక స్పృహ లేని చీమల రాజాకు సామాజిక సాధికారిత గురించే మాట్లాడే నైతిక హక్కు ఆయనకు లేదన్నారు.

ఉప్పలపాడులో ఘర్షణ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

ఇద్దరికీ గాయాలు పొలం గట్ల సరిహద్దుల విషయంలో రెండు కుటుంబాల మధ్య ఘర్షణ జరిగి ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన మండలం లోని జమీన్ ఉప్పలపాడులో మంగళవారం జరిగింది. ఆ ఘర్షణలో సంపత్ రమణయ్య, సుశీలమ్మకు తీవ్ర గాయాలయ్యాయి స్థానిక ఎస్ఐ బాల మహేంద్ర నాయక్ తెలిపిన వివరాల మేరకు సంపతి చిన్న వెంకటేశ్వర్లు సంపతి రమణయ్య రెండు కుటుంబాల మధ్య గత కొంత కాలంగా పొలం సరిహద్దు విషయంలో మనస్పర్థలు ఉన్నాయి. అందులో భాగంగా మంగళవారం రెండు కుటుంబాల మధ్య మాటా మాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. సుశీలమ్మ చిన్న వెంకటేశ్వర్లుకు గాయాలయ్యాయి.

టిడిపి నాయకుల హర్షం

సైదాపురం :చంద్రబాబు బెయిల్పై విడుదలైన నేపథ్యంలో టీడీపీ శ్రేణులు టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. సైదాపురం బస్టాండ్ ఆవరణంలో టిడిపి మండల నాయకులు వరిగొండ సురేంద్ర ఆధ్వర్యంలో, కార్యకర్తలు నాయకులు అందరూ కలసి, బాణా సంచా పేల్చి, జై చంద్రబాబు, జై టిడిపి నినాదాలు చేశారు. మండల టిడిపి నాయ కులు పాల్గొన్నారు.

నెల్లూరులో చంద్రబాబుచిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎంఎల్ఎ శ్రీధర్రెడ్డి

కందుకూరు: చంద్రబాబు నాయుడుకి బెయిల్ రావడంతో నియోజకవర్గ ఇన్ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరులో మంగళవారం సంబరాలు చేసుకున్నారు. పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య ఉన్నారు.

వలేటివారిపాలెం:చంద్రబాబుకు బెయిల్ వచ్చిన నేపథ్యంలో టిడిపి మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు మంగళవారం సంబరాలు నిర్వహించారు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు.

తెలుగు ప్రజల విజయం : బీద

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : తెలుగు ప్రజలు , ప్రపంచ వ్యాపితంగా ఉన్న ప్రజల పోరాటం, ఆశర్వాదం కారణంగా చంద్రబాబునాయుడుకు బయిల్ వచ్చిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ తప్పు చేయని వ్యక్తి చంద్రబాబు ఏనాటికైనా నిజమే గెలుస్తుందని మరోమారు రుజువైందన్నారు.

ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు :దేశవ్యాప్తంగా ఎఐటియుసి 104వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుగుతున్న సందర్భంగా కందుకూరులో ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్య దర్శులు కే.మురళి, వై.ఆనందమోహన్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సిపిఐ కార్యాలయం వద్ద జండా ఆవిష్కరణ చేశారు. దాంతోపాటు ఏఐటియుసి అనుబంధ యూనియన్ల స్థావరాల వద్ద జండాలను ఎగురవేశారు. ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బి మాల్యాద్రి, పెయింట్ వర్కర్స్ యూనియన్ నాయకులు జె రవి ఉన్నారు.

పలుచోట్ల జాతీయ ఐక్యతా పరుగు

నెల్లూరు :స్థానిక కరెంట్ ఆఫీస్ సెంటర్ సమీపంలోని కిషోర్స్ రత్నం స్కూల్లో సర్దార్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం సర్దార్ పటేల్ విగ్రహం వరకు విద్యార్థులు ప్రదర్శనగా చేరుకొని ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి మాట్లాడారు.

నెల్లూరు :దేశ సమైక్యత, సమగ్రతను అంకితభావంతో కాపాడిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ సంకల్పాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎస్పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు, భారత దేశ ఉక్కు మనిషి స్వర్గీయ వల్లభభాయ్ పటేల్ జయంతి (నేషనల్ యూనిటీ డే) వేడుకలను పురస్కరించుకొని నగరంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు.

తోటపల్లిగూడూరు : మండలంలోని సౌత్ ఆములూరులోని ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించు కొని రాష్ట్రీయ ఏకతా దివస్, జాతీయ ఐక్యత దినోత్సవం జరిగింది.

ఉలవపాడు :ఉలవ పాడులోని సాయి పాఠశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం సెల్యూట్ సర్దార్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మంగళవారం వల్లభాయ్ పటేల్ జన్మదినం అని పురస్కరించుకొని 2014 సంవత్సరం నుంచి అక్టోబర్ 31వ తేదీన జాతి ఐక్యత దినోత్సవం జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు శేషమ్మ మాట్లాడారు.

ముగిసిన 'వ్య.కా.స' శిక్షణ తరగతులు

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య

ప్రజాశక్తి-నెల్లూరు :బుచ్చిరెడ్డిపాలెం మండలం, జొన్నవాడలో జరుగుతున్న ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ రాజకీయ శిక్షణ తరగతులు ముగిశాయి. మంగళవారం రెండో రోజు వర్గాలు వర్గ పోరాటాలు పాఠాన్ని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కంకణాల ఆంజనేయులు బోధించారు. వర్గ పోరాటాల ద్వారానే కార్మిక రాజ్యం వస్తుందన్నారు. దోపిడీకి గురవుతున్న పేదలందరూ ఐక్యం కావాలన్నారు. సమాజంలో అసమానతలను ఎదుర్కొంటున్న బలహీనవర్గాలందరూ కూడా ఐక్యమై పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్నం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య సంఘ నిర్మాణ, రాబోవు రెండు నెలల్లో కర్తవ్యాలు వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు బాధ్యతలను వివరించారు. ఈ తరగతులకు సంఘీభావం తెలియజేస్తూ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మస్తాన్ బి, కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జీ లక్ష్మీపతి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి శ్రీరాములు ,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్ సందేశాన్ని ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ వెంకమరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి, పీ దేవ కుమారి, జిల్లా జిల్లా ఆఫీస్ బేరర్స్ నక్క రాఘయ్య, ముత్యాల నాగయ్య, మోడేగుంట రామచంద్రయ్య ,పి మధు ,బట్ట పెద్దబ్బయ్య కోరికల విజయమ్మ ,తంబి రమణయ్య ,జిల్లా కమిటీ సభ్యులు, జి విజయ్ కుమార్ నాగమ్మ ,హజరతమ్మ ,బీసీ భాస్కర్ ,మహబూబ్ బాషా, మండల నాయకులు కందికట్ల వెంకటరమణయ్య, మద్దిశెట్టి సురేష్ ,లక్ష్మయ్య ,వన్జివాక వెంకోజీ ఉన్నారు.

యోగా పోటీల్లో 'ఒవెల్' విద్యార్థుల ప్రతిభ

ఓవెల్ పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్ : నేషనల్ లెవెల్ యోగ పోటీల్లో విజేతలకు నిలిచిన ఓవెల్ మోడ్రన్ పాఠశాల విద్యార్థులు తమిళనాడు రాష్ట్రంలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ వారు అక్టోబర్ 24న చెన్నైలో నిర్వహించిన నేషనల్ లెవెల్ యోగ పోటీలు నిర్వహించారు. దాదాపు 2, 000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ఓవెల్ పాఠశాల నుంచి పాల్గొన్న విద్యార్థులు జె. శశిధర్, 8వ తరగతి, 6వ తరగతి విద్యార్థులు డి. జోషిత, జి. మోక్షిత, వి. సాయి మహేష్, బి. వేదాక్షరి నేషనల్ లెవల్లో నాలుగో బహుమతిని సాధించారు.ఎంచేతన్ రామ్(5వ తరగతి) డి. కుందశ్రే (4వ తరగతి) విద్యార్థులు జాతీయ స్థాయిలో 6వ బహుమతి సాధించారు. జె.పునర్వి ఎం.దీషిత, వి.లక్ష్మీ సాయి, మెడల్స్ ను, సర్టిఫికెట్లు సాధించి విజేతలుగా నిలిచారు. విద్యార్థులను అభినందించడానికి పాఠశాలలో అభినంద సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఓవెల్ పాఠశాలల ఛైర్మన్ అర్.వేణు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ యు. రమణ నాయుడు, జియం.మహదేవ్, డిజిఎం శ్రీనివాసులు, హై స్కూల్ ఇన్చార్జ్ ప్రసాద్ రెడ్డి,ప్రైమరీ ఇంచార్జ్ రమాదేవి, ఎజిఎం సునీల్ పాల్గొన్నారు.

అవెన్యూ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

అవెన్యూ స్కూల్ విద్యార్థులు

ఈ నెల 29న తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూని వర్సిటీలో జరిగిన నేషనల్ యోగ పోటీల్లో అవెన్యూ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచారు. ఈ పోటీల్లో అవెన్యూ స్కూల్ విద్యార్థులైన ప్రణీత శ్రీ విభవ్, కష్ణ నేషనల్ లెవల్లో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు యశ్వంత్, జివిఎల్ నిఖిల్, గౌతమ్, కమలేష్ ,తన్విక, సానహిత , మంజుష, దాత్రి, భవజ్ఞ, దియా వివిధ విభాగాల్లో నాలుగో స్థానాన్ని సంపాదించారు. పెనుబల్లి కష్ణ చైతన్య , ప్రిన్సిపాల్ మేడం నీరా ప్రసాద్ , వైస్ ప్రిన్సిపాల్ సురేష్ యోగ టీచర్ పద్మావతి విద్యార్థులు ప్రోత్సహించి ప్రోత్సాహకాలు అందించారు.

'జగనన్న సురక్ష'తో మెరుగైన వైద్యసేవలు

ప్రజాశక్తి-కందుకూరు : ఆరోగ్య సురక్ష శిబిరం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య విప్లవం వెల్లి విరుస్తుందన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సంతోష నగర్ సచివాలయం పరిధిలో శిబిరం నిర్వహించారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస రావు మాట్లాడారు. మున్సిపల్ హెల్త్ ఇన్స్పెక్టర్ బషీర్ అకౌంట్ ఆఫీసర్ సచివాలయం అడ్మిన్ సెక్రటరీ సచివాలయం కన్వీనర్లు గహ సారథులు పార్టీ నాయ కులు వాలంటీర్లు శిబిరంలో పాల్గొన్నారు. సిడిపిఒ శరిష్ఠ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం ప్రాధాన్యత తెలియజేసే స్టాల్స్ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

తోటపల్లిగూడూరు :ప్రజల ఆరోగ్యం పట్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని వైసిపి నాయకులు కావల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కోడూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఎంపిడిఒ ప్రత్యూష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కె. నరేంద్ర, వైద్య నిపుణులు డాక్టర్లు ఎం. రజని కుమారి (గైనకాలాగిస్ట్), జనరల్ మెడిసిన్ డాక్టర్ కె. పెంచల ప్రసాద్, వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. వైసిపి నాయకులు మాచిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, ఎ శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

అభ్యుదయవాది లక్ష్మీనారాయణ రెడ్డి

నేడు వర్ధంతి

ప్రజాశక్తి -గుడ్లూరు :మండలంలోని చిన్న లాటరపే గ్రామానికి చెందిన పాలవెల్లి లక్ష్మీనారాయణ రెడ్డి అభ్యుదయ భావాలు పునికి పుచ్చుకొని నిరుపేద ప్రజల కోసం పనిచేశారు. 1983లో సిపిఎంలో సభ్యత్వం తీసుకొని 2004 వరకు పనిచేసి అనారోగ్య కారణాల వల్ల సిపిఎం సానుభూతిపరుడుగా మరణించేవరకు కొనసాగాడు. కావలి కాలేజీలో డిగ్రీ చదువుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ద్వారా విద్యార్థుల సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. 1983లో గుడ్లూరు మండలంలో పేదలకు భూములు పంచాలని సిపిఎం ప్రతినిధుల బందం పాదయాత్ర చేస్తూ చిన్న లాటరీ గ్రామానికి చేరుకోగానే లక్ష్మీనారాయణ రెడ్డి సిపిఎం ప్రతినిధుల బందానికి పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సిపిఎంలో సభ్యుడిగా చేరి స్థానిక దళిత గిరిజన ప్రజలకు ప్రభుత్వ భూములు పంచాలని డిమాండ్ చేశారు. అప్పటినుండి సిపిఎంను అంటిపెట్టుకొని అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గుడ్లూరు లో ఉన్న సిపిఎం నాయకులు మద్దిశెట్టి జాలయ్య, కొమరగిరి అంజయ్య. జి వెంకటేశ్వర్లుతో కలిసి మండల సమస్యల పోరాటాలు చేశారు. 2004లో గుండె సంబంధిత వ్యాధి కారణంగా పార్టీ సభ్యత్వానికి దూరంగా ఉండి సానుభూతిపరుడుగా మసులుకొని పార్టీ బాటలో నడిచాడు. అనారోగ్య కారణంగా మృతిచెందాడు .నవంబర్ ఒకటో తేదీన వర్ధంతి జరిపేందుకు కుటుంబ సభ్యులు నిర్ణయిం చారు. కందుకూరు, గుడ్లూరు పార్టీ శాఖల సభ్యులు ఆయన సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు.

'బుచ్చి' దాహార్తికి శాశ్వత పరిష్కారం : వేమిరెడ్డి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం :బుచ్చిరెడ్డిపాళెం దాహార్తి శాశ్వతంగా తీరుతుందని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి అన్నారు. మంగళవారం ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్రెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. బుచ్చిరెడ్డి పాలెం చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డికి నాయకులు, కార్యకర్తలు, అర్చకులు పూర్ణ కుంభంలో స్వాగతం పలికారు. అనంతరం అమత్- 2 పథకం కింద రూ.85 కోట్లతో ఏర్పాటు చేయనున్న నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మంచినీటి వసతి పథకానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్కుమార్ యాదవ్, బుచ్చిరెడ్డిపాలెం నగర కార్పొరేటర్లు, డీసీసీబీ ఛైర్మన్ వీరి చలపతి, ఇతర ముఖ్యనాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఓటు నమోదు

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : అర్హులైన వారందరిని ఓటర్లుగా నమోదు చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో ఎన్నికల అధికారులు సూపర్వైజర్లు బూత్ లెవెల్ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో జనాభా నిష్పత్తికి తగ్గట్టుగా యువతను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రజలకు భద్రంగా చర్యలు చేపట్టి ఎన్నికల సంఘం నిర్దేశాలను పటిష్టంగా పాటించాలన్నారు. ఏఈఆర్వోలు నిర్మలానంద బాబా, దేవి కుమారి, దసయ్య, ధనుంజయులు, ఈడిటి మాధవి, చక్రపాణి పాల్గొన్నారు.

వీధుల్లో చెత్త వేయొద్దు

ప్రజాశక్తి నెల్లూరు సిటీ : వీధుల్లోని డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి దోమల నిర్మూలనకు మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక రామ్మూర్తి నగర్, బాలాజీ నగర్ తదితర ప్రాంతాలలో అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ అందజేసిన చెత్తబుట్టలలో తడి, పొడి చెత్తను విడిగా తీసి ఉంచాలన్నారు. నగర పాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసం ..

ప్రజాశక్తి -పొదలకూరు : నెల్లూరులో సమీర్ అనే వ్యక్తి ఉద్యోగాలు ఇస్తామని మోసగిస్తూ..... నిరుద్యోగుల వద్ద నుంచి రూ. లక్షల్లో డబ్బులు తీసుకుని ఉద్యోగాలు ఇప్పిసా_్తమంటూ మోసం చేశారని బాధితులు వాపోయారు. కాంట్రాక్టు ఉద్యోగం,హౌస్ సోర్సింగ్, బ్యాంకు, వివిధ ఆఫీసుల్లో ఉద్యోగాలు ఉన్నాయని మొదట నిరుద్యోగులకు ఆశ చూపుతాడు సమీర్... ఆ తర్వాత వారి వద్ద నుండి రూ. లక్షల్లో డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేస్తున్నాడు. జిల్లా లోని ఉన్నతాధికారులు సమీర్ అనే వ్యక్తిని అదుపులోనికి తీసుకొని విచారించాలని, నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

గృహాలు పంపిణీకి సిద్ధం

ఎంఎల్ఎ మహీధర్రెడ్డి వెల్లడి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద నిర్మించి ఉన్న జి ప్లస్ త్రీ ఇళ్లను ఈ నెల 3వ తేదీన లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంఎల్ఎ మానుకుంట మహీధర్ రెడ్డి చెప్పారు. మంగళవారం కందుకూరు మున్సిపల్ కార్యాల యంలో మహీధర్ రెడ్డి ఆయన విలేకర్లతో మాట్లాడారు. 1408 ఇల్లు అన్ని హక్కులతో ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఇవ్వడానికి సిద్ధం చేశామన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్రెడ్డి

8 నుంచి 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి -నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మండలస్థాయిలో నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమాన్ని ఈనెల 8వ తేదీ నుంచి షెడ్యూలు ప్రకారం ఎంపిక చేసిన మండల కేంద్రాల్లో నిర్వహిం చనున్నట్లు కలెక్టర్ ఎం. హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ నెలకు సంబంధించి షెడ్యూల్ ను కలెక్టర్ విడుదల చేశారు.

పలుచోట్ల టిడిపి సంబరాలు

ప్రజాశక్తి-సంగం: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజమండ్రి జైలు నుండి మధ్యంతర బెయిల్ పై విడుదలైన సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు.కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గుంజిపల్లి శ్రీనివాసులు యాదవ్, మంజుల నాయుడు, షేక్ బాబు, దయాకర్ గౌడ్, శ్రీనివాసులు, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

సంగంలో

ప్రజాశక్తి-కావలి:మాజీముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి బెయిల్ రావడంతో కావలినియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ట్రంకు రోడ్డులోని శ్రీకృష్ణుల నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద సంబరాలు అంబ రాన్ని అంటాయి.అత్యధిక సంఖ్యలో విచ్చేసిన పట్టణ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఇన్‌ఛార్జ్ పార్టీ కార్యాలయం నుండి ఎన్టీఆర్ విగ్రహం వద్దకు ర్యాలీగా తరలి వెళ్లారు.కార్యక్రమంలో మన్నవ రవిచంద్ర, కిషోర్ బాబు, పోతుగంటి అలేఖ్య, శ్రీకాంత్, జ్యోతి బాబూరావు, కాకి ప్రసాదరావు, మొగిలి కల్లయ్య, షేక్. మస్తాన్, ఎస్. శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, దేవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

కావలిలో

ప్రజాశక్తి-మర్రిపాడు:మర్రిపాడు, పొంగూరు గ్రామాల్లో టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ తో 52రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉండి మంగళవారం హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో విడుదలైన సందర్భంగా పార్టీమండల అధ్యక్షులు జన్నర్ సన్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాణాసంచి కాల్చి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు యలగాల వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి, అరికట్ల పుల్లయ్య, పాలెం పోలయ్య, సురేష్‌నాయుడు టీడీపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కావలి :నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో మంగళవారం మధ్యంతర బెయిల్ మంజూరైన సందర్భంగా టీడీపీ విభిన్న ప్రతిభావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు మండవ వెంకట్రావు తన చుట్టు పక్కలవారికి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "న్యాయం చేకూరింది "జగన్ కుట్రలు భగ్నమయ్యాయని పేర్కొన్నారు.

18వార్డులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి బెయిల్ రావడంతో మంగళవారం కావలి పట్టణ 18వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి శానం హరి ఆధ్వర్యంలో వార్డులోని ఐస్ ఫ్యాక్టరీ సెంటర్, రాముడిస్టేజ్, సెంటర్లలోసంబరాలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు హాజరయ్యారు.కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ పార్టీ శ్రేణులు అందరూ అత్యధిక సంఖ్యలోపాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెయిల్ మంజూరైనందున బోగోలు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి బోగోలు మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బోగోలో బజార్ సెంటర్‌లో బాణసంచా పేలి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయని తప్పుకు అన్యాయంగా జైలుకు పంపిన ప్రజా కోర్టులో న్యాయం గెలుస్తుందని, సాక్ష్యాలు లేని కారణంగా బెయిలు మంజూరు చేశారని పేర్కొన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎన్కె బత్తిన వెంకటేశ్వర్లు, కాంట్రా రఘురాం నాయుడు, ఎల్ సుధీర్ బాబు, ఎల్ మాధవరావు, ఆవుల సురేష్,కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి:తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెయిల్ మంజూరు పై మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొల్లినేని వెంకటరావు ఆధ్వర్యంలో చంద్రబాబుకు పాలాభిషేకం చేశారు. మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి చెంచల బాబు యాదవ్ మాజీ ఏఎంసీ చైర్మన్ మస్తానమ్మ వెంకటరెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులతో కలిసి ఉదయగిరి ట్యాంక్ బండ్ పై నుంచి ర్యాలీ నిర్వహిస్తూ బస్టాండ్ సెంటర్ కు పసుపు జెండాలతో సాగింది ఈ ర్యాలీ లో కార్యకర్తలు సైకో పోవాలి సైకిల్ రావాలని నినాదాలు చేశారు. భారీ మొత్తంలో బాణాసంచా కాల్చి తమ సంబరాలు వ్యక్తం చేసి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచి పెట్టారు.కార్యక్రమంలో చింతలపోయిన బయన్న, షేక్ రియాజ్, సయ్యద్ సజీల్, ఓబుల్ రెడ్డి, సందాని, నల్లి పోగు రాజా, నల్లి పోగు నరసింహులు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు:రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ న్యాయస్థానం తీర్పు ఇవ్వడంతో మండలంలో టిడిపి శ్రేణులు మంగళవారం సాయంత్రం సంబరాలు జరుపుకున్నారు. టిడిపి కన్వీనర్ చండ్ర మధుసూదన్ రావు ,మాజీ మండల కన్వీనర్ చండ్రా వెంకయ్య ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలతో మండల కేంద్రం, రామాపురం తిమ్మారెడ్డిపల్లి, పి.కొండారెడ్డిపల్లిలో బాణాసంచాలు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో నారెడ్డి రాజా, పోక మహేష్, పాలకొల్లు విజయ భాస్కర్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షుడు తాతపూడి బాలాకర్, తెలుగు యువత అధ్యక్షుడు మజ్జి లక్ష్మీనారాయణ, కొనిరిపాం వెంగయ్య ,సంపాటి ఆరోన్ యర్రగుంట మనోజ్ రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :వై సీపీ ప్రభుత్వం చేత అక్రమంగా అరెస్టు కాబడిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రాజమహేంద్రవరం జైలు నుండి మంగళవారం విడుదలయ్యారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టు అయిన చంద్రబాబు , హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయనను జైలు నుంచి విడుదల చేశారు. బి ఎస్ఆర్ సెంటర్ లో తెదేపా నేతలు , కార్యకర్తలు, అభిమానులు, భారీగా బాణాసంచా కాలుస్తూ , స్వీట్లు తింటూ సంతోషంగా సంబరాలు నిర్వహించారు.కార్యక్రమంలో పులిమి శైలజా రెడ్డి , తుమ్మల చంద్రారెడ్డి , సుంకర పెంచలయ్య చౌదరి, శేక విజయభాస్కర్ రెడ్డి, చండ్రా వెంకటసుబ్బా నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- జలదంకి: చంద్రబాబు నాయుడు బెయిల్ పై విడుదల అయిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రమైన జలదంకి లో మండల నాయకులు నిర్వహిస్తున్న సంబరాలలో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు పాల్గొన్నారు. టిడిపి నాయకులు, తెలుగు యువత, నాయకులు, అభిమానులు భారీ ఎత్తున చేరి బాణాసంచా పేల్చి, తమ హర్షాన్ని వెలిబుచ్చారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదాలు చేశారు. దేశం నాయకులు సంబరాల వద్ద ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. టిడిపి నాయకులు పలుచోట్ల ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు.

వేలాడుతున్న కరెంటు తీగలు..
భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి-మర్రిపాడు:మండలంలో పలు చోట్ల విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకొని వంగిపోవడం, వాటి తీగలు కిందకు వేలాడటం ప్రమాదకరంగా మారాయి. కొన్ని సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ స్తంభాలు అధికారులు పట్టించుకోకపోవడంతో అవి ఏ సమయంలో నేల కూ లుతాయో తెలియక గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మండలం ఏపిబిలుంలో ప్రమాదకరంగా మారిన స్తంభాలను వేల దుతున్న తీగలను బాగు చేయాలని గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి పదవి బాధ్యతలు చేపట్టినప్పుడు విద్యుత్ శాఖ అధికారులను కోరారు. స్పందించిన అధికారులు గతేడాది స్తంభాలను సర్ఫరా చేయగా శిథిలావస్థలో ఉన్న స్తంభాల పక్కనే వేసే స్తంభాలను గ్రామ సర్పంచ్ సొంత ఖర్చులతో వెచ్చించి నిలబెట్టారు. అప్పటి నుండి కాసారాలు, కరెంటు తీగ ఇవ్వాలని పలుమార్లు అడుగగా విద్యుత్ ఉపకేంద్రంలో లేవు, వచ్చినప్పుడు ఇస్తామంటూ చెబుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలో చాలా చోట్ల స్తంభాలు శిథిలావస్థకు చేరుకుని, తీగలు వేలాడుతుండడంతో ఏ సమయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు భయాందోళనలు చెందుతున్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి కూలేందుకు సిద్ధంగా ఉన్న స్తంభాలను తీసివేసి కొత్త స్తంభాలకు కరెంట్ తీగలను ఏర్పాటు చేయాలని కోరారు.

అద్దె గదుల్లో అంగన్ వాడీ కేంద్రాలు..!

..అంగన్‌వాడీ సెంటర్లో సమస్యల తిష్ట..
..అరకొర వసతులతో వర్కర్లు,

ప్రజాశక్తి-కావలి రూరల్

గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు విద్యాబోధన.. బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందించేందుకు ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కునారిల్లుతున్నాయి. అద్దె భవనాలు.. అసంపూర్తి నిర్మాణాలు.. చాలీ చాలని గదులు.. అరకొర వసతులు, ఇరుకు గదుల మధ్య అంగన్వాడీ కేంద్రాలలో మరుగు దొడ్లు లేక వర్కర్లు హెల్పర్ అత్యవసర పరిస్థితిలో సెంటర్ వదిలి ఇళ్లకు వెళ్లి

రావాల్సిన పరిస్థితి చిన్నారులు సైతం అల్లాడిపోతున్నారు. కావలి మండల పరిధిలో మొత్తం 78 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 11 కేంద్రాలు మాత్రమే సొంతభవనాలలో నిర్వహిస్తున్నారు. 33 కేంద్రాలు అద్దె భవనాలలో ఉండగా మరో 34 కేంద్రాలు తుపాను బిల్డింగ్స్, పాఠశాలల భవనాలలో నిర్వహించడం గమనార్హం. ఈ కేంద్రాల పరిధిలో 365 మంది గర్భిణులు, 377 మంది బాలింతలతో కలిపి మొత్తం 742 మందికి పౌష్టికాహారం అందిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అదేవిధంగా 6 సంవత్సరాల లోపు ఉన్న 3664 మంది పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాలకు వెళుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. మండలంలో అంగన్వాడి కేంద్రాలను నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా అవి అనేక కారణాలతో నిర్మాణాలు పూర్తికాక మధ్యలోనే నిలిచిపోయాయి. ఉన్న కేంద్రాలలో అరకొర వసతులతో చిన్నారులు, బాలింతలు, గర్భిణులు అనేక అవస్థలు పడుతున్నారు. ఐసిడిఎస్ అధికారులు వెంటనే స్పందించి చిన్నారులకు విద్యా బోధన, పౌష్టికాహారం అందించే అంగన్వాడీ కేంద్రాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ విషయమై ఐసిడిఎస్ సిడిపిఓ సౌజన్య ను వివరణ కోరగా నాడు నేడు ఫేస్ - 2 కింద అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవనాలు మంజూరయ్యాయి. వాటి నిర్మాణాలు జరుగుతున్నాయని మరో రెండు నెలల్లో పూర్తవుతాయని సిడిపిఓ సౌజన్య పేర్కొన్నారు.

నవంబర్ 6న ప్రజారక్షణ భేరి

ప్రజాశక్తి-కావలిరూరల్

సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మూడు ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రలు ప్రారంభించడం జరుగు తుందని, అందులో భాగంగా ఈనెల 30వ తేదీన కర్నూలు జిల్లాలో ప్రారంభమయ్యే ప్రజా రక్షణ బస్సు యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం సిపిఎం ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కర్నూల్లో ప్రారంభమవుతున్న ప్రజా రక్షణ భేరి బస్సుయాత్ర నవంబర్ 6వ తేదీన కావలికి చేరుతుందన్నారు. ఈ బస్సు యాత్రల ద్వారా ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ఇవ్వాల్సిన విభజన హామీలు, ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రాజధానికి ప్రత్యేక నిధులు ఇంకా అనేక హామీలు అమలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం మన రాష్ట్రానికి ఇవ్వాల్సిన విభజన హామీలు ఇప్పటికి ఇవ్వకుండా మన

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోలు, డీజిల్ ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపారన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీలు వాగ్దానాలను అమలు చేయకుండా బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేస్తూ పెరిగిన నిత్యావసర ధరలు చార్జీలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యా యన్నారు. నవంబర్ 15వ తేదీన విజయవాడలో జరిగే భారీ బహిరంగ సభతో ఈ బస్సు యాత్రలు ముగిస్తాయని తెలిపారు ప్రజలు, కార్మికులు, రైతులు ఈ బస్సు యాత్రలో విజయవాడలో జరిగే బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పసుపులేటి తిరుపాలు, జి మధుసూదన్ రావు, వై కష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య 'సురక్ష'

ఉదయగిరిలో

బిట్రగుంటలో

సంగంలో

మర్రిపాడులో

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని పొంగూరులో జగనన్న సురక్ష వైద్యశిబిరాన్ని ఎంపీడీఓ నాగమణి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాలను 16గ్రామ సచివాలయాల పరిధిలో విజయవం తంగా నిర్వహించా మన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలందించామని పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన సురక్ష వైద్యశిబిరంలో చిన్న పిల్ల వైద్య నిపుణులు, ఊపిరి తిత్తులు, కంటి వైద్య పరీక్ష నిపుణులు పాల్గొని పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, సర్పంచ్ అన్నవరపు రమణమ్మ, వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెవుల శ్రీనివాసులు యాదవ్, రామ్మోహన్, నాయకులు ఉర్లగంటి శ్రీనివాసులు రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ కల్లూరు జనార్దన్ రెడ్డి, ఐసిడిఎస్, వైద్య, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి: ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతి పేద వాడి ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వరంలా భరోసాను జగన్మోహన్ రెడ్డి కల్పించారని జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ పేర్కొన్నారు. మంగళ వారం బిట్ -3 సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాల వరకు వెళ్లే అవసరం లేకుండా వారు ఉన్న పరిధిలోకే వైద్య బందాలు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేసి వైద్యం అందించే విధానాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టారన్నారు.కార్యక్రమంలో, ఎంపీడీఓ ఈశ్వరమ్మ, ఇఒపిఆర్‌డి మల్లి కార్జున, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం: మండలంలోని వంగల్లు గ్రామంలో సర్పంచ్ రామయ్య, తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ గోపి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్కులను ,ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఆరువేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు.జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రజలు బాగా ఉపయోగించు కున్నారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఒలు, సచివాలయం సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట: రాష్ట్రంలో పేదల అభివద్ధి లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు .బోగోలు మండలం, నాగులవరం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ రామారావు, మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీఓ వెంకట సుబ్బారావు అధ్యక్షతన మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం దష్టిలో ఉంచుకొని ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించడం ,లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కావలి ఆర్‌డిఒ శీనా నాయక్, తహశీల్దార్ హేమంత్ కుమార్, డాక్టర్ సీమ తప్సం, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డికి అపూర్వ స్వాగతం..

ప్రజాశక్తి-ఉదయగిరి:వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి గ్రామస్తులు పూలతో అపూర్వ స్వాగతం పలికారు. మంగళవారం మండల పరిధిలోని వెంగళరావు నగర్ సచివాలయం పరిధిలోగడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సర్పంచ్ ఎం. తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త గడపగడప తిరుగుతూ జగన్మోహన్ రెడ్డి అన్న చేసిన నవరత్నాలు అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఎంపీడీఓ ఈశ్వరమ్మ, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు వినయ్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ అలీ అహ్మద్, జిల్లా ఎన్ డి సి సి డైరెక్టర్ ఖీల్జీ సలీం, సాహిత్య అకాడెమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, జిల్లా వైసిపి నాయకులు గోగుల వెంకటరెడ్డి, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలి

ప్రజాశక్తి-కోవూరు:ఇనమడుగు రోడ్డులోని బాలాజీ వేర్ హౌసింగ్ గోదాముల ఎదుట హమాలీ కార్మికులు చేస్తున్న ఆందోళన 7వ రోజుకు చేరుకుంది. గోదాముల ఎదుట బైఠాయించిన కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మంగళవారం ధర్నా నిర్వహించారుఈ సందర్భంగా సిపిఎం కోవూరు మండల కార్యదర్శి గండవరపు శేషయ్య మాట్లాడుతూ హమాలీ కార్మికులు అడుగుతున్న న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తున్నదన్నారు.గత వారం రోజుల నుండి హమాలీ కార్మికులు ఆందోళన చేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్టు యాజమాన్యం వ్యవహరించడం, జిల్లా అధికార యంత్రాంగం చోద్యం చూస్తూ ఉండడం విచారకరమని అన్నారు. .కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, లారీ వర్కర్ యూనియన్ నగర కార్యదర్శి సిహెచ్ దామోదర్ రెడ్డి, ఆవాజ్ కోవూరు మండల నాయకులు చాంద్ భాషా, ఇనమడుగు సెంటర్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న నాయకులు

విట్స్‌లో జాతీయ ఐక్యతాదివస్!

ప్రజాశక్తి-కావలి: స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం జాతీయ నాయకులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా "జాతీయ ఐక్యతా దివస్ "ను ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం ఆఫీసర్ మధుకర్ నేత్రత్వంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానిక ి కళాశాల ప్రిన్సిపల్ డా " దత్తాత్రేయశర్మ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో విద్యార్థులు ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి, అకడమిక్, డైరెక్టర్, డాక్టర్ "ప్రత్యుషారెడ్డిలు అభినందించారు.

కబడ్డీ ఛాంపియన్ ఎస్ఆర్‌జెడి కళాశాల

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: యువత క్రీడల్లో, చదువుల్లోనూ రాణించాలని కళాశాల ప్రిన్సిపల్ వర కుమారి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని గత రెండు రోజుల నుంచి జరుగుతున్న విక్రమ సింహపురి యూనివర్సిటీ అంతర్ కళాశాలలో కబడ్డీ, పోటీలు ముగిశాయి. ఈ పోటీలలో కబడ్డీలో డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీ కళాశాల ఛాంపియన్‌గా నిలిచింది అలాగే శ్రీ సాయి కళాశాల కావలి రన్నర్ - ఆఫ్ గా నిలిచింది చెస్ పోటీలలో జెనెక్స్ మిషన్ కళాశాల ఛాంపియన్ గా నిలవగా శ్రీ చైతన్య కళాశాల కావలి రన్నర్ ఆఫ్ గా నిలిచింది. కళాశాల ప్రిన్సిపాల్ జి.వర కుమారి యూనివర్సిటీ అబ్జర్వర్ డాక్టర్ ఆర్ మల్యాద్రి , ఆర్గనైజింగ్ కార్యదర్శి సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు , వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. వివిధ కళాశాలల పీడీలు డాక్టర్ ప్రవీణ్ కుమార్ , మణికంఠ , కష్ణమూర్తి, శ్రీనివాసులు, తిరుపాలు, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారంతోనే బడుగుల అభివృద్ధి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:రాజ్యాధికారంతోనే బడుగు బలహ అభివృద్ధి సాధ్యమని అందుకు ఓటు హక్కును సక్రమంగా ఉపయోగించుకోవాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర పరంజ్యోతి పేర్కొన్నారు.ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి,నాయకులు రాష్ట్ర కోఆర్డినేటర్ గౌతమ్, జిల్లా అధ్యక్షురాలు పుష్పాంజలి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షులు న్యాయవాది నందా ఓబులేసు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
आन्ध्रा Andhra | कार्पोरेशन Corporation

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ సంస్థ)
ఎ.కె. నగర్ బ్రాంచి-2
1వ అంతస్తు, ఎపిఎస్ఎఫ్‌సి బిల్డింగ్, నిప్పో దగ్గర, ఎ.కె.నగర్, నెల్లూరు-524004.
ఫోన్: 0861-2326373, ఇ-మెయిల్: UBIN0811149@UNIONBANKOFINDIA.BANK

ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (షార్ఫసీ యాక్ట్-2002) కొరకు చట్టం 54 ఆఫ్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన- డిమాండ్ నోటీసు

ఫ్రం: శ్రీ **జి.రఘురామ్, చీఫ్ మేనేజర్** & చట్టం 54 ఆఫ్ 2002 క్రింద అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.కె.నగర్ బ్రాంచి-2.
టు: రుణగ్రహీత/ తాకట్టుదారు: **శ్రీ బరిగల శేషగిరి రావు,** తండ్రి **బి. నరసింహం,** కోదండరామపురం, వెంకయ్య స్వామి టెంపుల్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు-524002.
హామీదారు: శ్రీమతి గువ్వల కృష్ణా రెడ్డి, తండ్రి జి. మాలకొండ రెడ్డి, డోర్ నం.27-1-14, చిల్డ్రన్స్ పార్కు, సాయిబాబా టెంపుల్ ఎదురుగా, రాంజీ నగర్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు-524002.
సర్/మేడం,
మేము మీకు తెలియజేయునది ఏమనగా, శ్రీ బరిగల శేషగిరి రావు, మా ఎ.కె.నగర్ బ్రాంచ్-2 తో మీ రుణఖాతా కలిగి క్రెడిట్‌కార్డు లోన్‌కు హౌసింగ్‌లోన్ మరియు బకాయిలు/వడ్డీని తిరిగి చెల్లించుటలో మీరు డిఫాల్టిచెందినందున **06.08.2023** నాటికి నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. **06.08.2023** నాటికి మీ ఖాతాలో బకాయి మొత్తాలు **రూ.11,57,694.39 పై.లు (రూపాయలు పదకొండు లక్షల యాభై ఏడు వేల ఆరు వందల తొంబై నాలుగు మరియు ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే)** గా ఉంది.

క్ర. సం.	రుణం/సదుపాయం	పరిమితి (రూ.లలో)	06.08.2023 నాటికి బకాయి (రూ.లలో)
1.	హెచ్ఎల్/111430100079751	15,00,000/-	రూ. 11,57,694.39 పై.లు.

మీకు అనేక సార్లు డిమాండ్ చేసినప్పటికీ మీ బకాయిలను మీ ఖాతాలో బకాయి మొత్తాలకు ఏదేని మొత్తాలను మీరు చెల్లించలేదు. ఇందుమూలంగా మిమ్ములను ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) యొక్క నియమాలలో, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీ పూర్తి బకాయిలను చెల్లించవలసిందిగా మరియు మీరు నిర్వహించిన రుణ పత్రాలలోని నియమాలు & నిబంధనల ప్రకారం నెలవారీ వడ్డీతో కాంట్రాక్చువల్ రేటున వడ్డీతోపాటు మొత్తాలు **రూ.11,57,694.39 పై.లు (రూపాయలు పదకొండు లక్షల యాభై ఏడు వేల ఆరు వందల తొంబై నాలుగు మరియు ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే)** లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, సదరు చట్టం క్రింద ఏవేని లేదా అన్ని హక్కులు వినియోగించుట ద్వారా బ్యాంకు పేరున మీరు క్రియేట్‌చేసిన దిగువ సెక్యూరిటీస్‌ను మేము స్వాధీనంచేసుకుంటాము.
సెక్యూర్డ్ అసెట్ వివరణ: శ్రీమతి బరిగల శేషగిరి రావు తండ్రి నరసింహం పేరున ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కొవ్వూర్ మండలం, పడుగుపాడు వద్ద పడుగుపాడు పంచాయతి ద్వారా ఆమోదించబడిన పిఆర్ నం.10/2006, 'శ్రీసాయి ఎంక్లేవ్', బి-బ్లాక్ ప్లాట్స్, వార్డు నం.4, డోర్ నం.4-128 సమీపంలో, సర్వే నం.110/3, 110/4, 111/1, 111/2, 111/3, 111/4, 111/5, 111/6, ప్లాట్ నంబరు:5లో "సన్‌రైజ్ హోమ్స్", 1వ అంతస్తు, ఫ్లాట్ నం.102తో పూర్తి విస్తీర్ణం 33.33 అంకనములు లేదా 266.66చ.గ.ల్లో 4 అంకనములు లేదా 32 చ.గ.ల విడదీయలేని భాగంతో 728చ.అ. (ఉమ్మడి ఏరియా & బైక్ పార్కింగ్ ఏరియాతోసహా) విస్తీర్ణపు ఆర్‌సిసి నివాసిత ఫ్లాట్ యొక్క మొత్తం భాగం మరియు **సరిహద్దులు: తూర్పు:** బి-బ్లాక్‌లో ప్లాట్ నం.101 సైటు, **దక్షిణం:** బి-బ్లాక్ లో ప్లాట్ నం.4 సైటు, **పడమర:** 33 అ.ల వెడల్పు లేఔట్ రోడ్, **ఉత్తరం:** బి-బ్లాక్ లో ప్లాట్ నం.6 సైటు. ఫ్లాట్ **సరిహద్దులు: తూర్పు:** ఈ ఫ్లాటు మరియు ఫ్లాట్ నం.101 యొక్క ఉమ్మడి గోడ, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **పడమర:** ఈ ఫ్లాటు మరియు ఫ్లాట్ నం.103 మధ్య ఉమ్మడి గోడ, **ఉత్తరం:** ఉమ్మడి కారిడార్.
1) ఒకవేళ మీరు 60 రోజుల్లోగా చెల్లించుటలో విఫలం చెందినచో, బ్యాంకు ఈ చట్టం క్రింద దాని అన్ని హక్కులను వినియోగిస్తుంది మరియు సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకంతో పూర్తి బకాయికి సరిపోని పక్షంలో, మీ నుండి మిగతా బకాయిలను రాబట్టుట కొరకు కోర్ట్ ఆఫ్ లా/ డెట్ రికవరీ ట్రిబ్యునల్ లో మీపై అవసరమగు చట్టపరమైన చర్యలును తీసుకొంటుందని దయచేసి గమనించగలరు.
2) మీ దృష్టికి తేవాల్సిన మరో అంశం ఏమంటే, సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్)(సవరణ) రూల్స్, 2002 యొక్క రూల్ 3(5)తో చదువబడే ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(8) ప్రకారం షార్ఫసీ యాక్ట్ యొక్క నియమాలపై మీరు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది, సెక్యూర్డ్ అసెట్స్ లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయుట కొరకు ప్రజలు నుండి టెండరు లేదా ప్రైవేట్ ట్రీటి లేదా బహిరంగ వేలం లేదా కొటేషన్లు ఆహ్వానించుట కొరకు ప్రకటన ప్రచురించు తేదీకి ముందు ఏ సమయమునైనా సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా వెచ్చించిన అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోపాటు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క బకాయిలను మీరు చెల్లించవచ్చును. పై చూపినట్లు బహిరంగ వేలం లేదా ప్రజలు నుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా టెండరు లేదా ప్రైవేట్ ట్రీటి ద్వారా సెక్యూర్డ్ అసెట్స్ లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయుట కొరకు ప్రకటన ప్రచురణ తేదీ కి ముందు సెక్యూర్డ్ క్రెడిటర్ వెచ్చించిన ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోపాటు పూర్తి బకాయి మొత్తాలను చెల్లించనట్లైతే, మీరు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకోలేరు.
3) చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం మీరు ఈ నోటీసు స్వీకరణ తరువాత, మీరు బ్యాంకు అనుమతిలేకుండా, వాస్తవ వ్యాపారం చేసుకొనుట మినహా పై సెక్యూరిటీస్‌తో లావాదేవీలు లేదా కూల్చుట నుండి మీరు నిషేదింపబడినారు. ఈ సెక్షన్ ను ఏవేని అతిక్రమించిన తీవ్ర పరిణామాలు ఉంటాయని దయచేసి గమనించగలరు.

తేది: 31.08.2023
ప్రదేశం: నెల్లూరు

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
ఎ.కె.నగర్ బ్రాంచి-2.

వైసిపి మైనార్టీసెల్ అధ్యక్షుడిగా 'మున్నా'

ప్రజాశక్తి-సీతారామపురం:వైసిపి మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ మున్నా(నాయబ్ రసూల్)ను నియమించినట్లు ఆ పార్టీ కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీనియర్ పాత్రికేయులు అయినటువంటి మున్నా సేవలను మండలంలో వైసిపి బలోపేతానికి వినియోగించుకునేలా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి సూచనల మేరకు మున్నా ను మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు. మున్నా నియామకం పట్ల మండల వైస్ ప్రెసిడెంట్ బసిరెడ్డి కష్ణారెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు చప్పిడి తిరుపతిరెడ్డి, బాలినేని మాబయ్య, దుర్గాప్రసాదు, ఖాసిం పీరాలు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

ప్రజాశక్తి-అనంతసాగరం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం, పలు ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతి సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ రాజ్యాంగ రచనలు అతి ముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం:స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అశోక్ కుమార్, ఆర్ ఐ రాజ నారాయణ, విఆర్ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

టెన్నిస్ పోటీలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కావలిరూరల్:స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బాయ్స్ అండ్ గర్ల్స్ సాఫ్ట్ టెన్నిస్ జిల్లా సెలక్షన్ పోటీలు నవంబర్ రెండవ తేదీ ఉదయం 9 గంటలకు పట్టణంలోని తుమ్మలపెంట రోడ్డులో గల ఎస్ ఆర్ టెన్నిస్ కోర్టులో నిర్వహించడం జరుగుతుందని మండల కోఆర్డినేటర్ పిడి పి.చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి బాయ్స్ అండ్ గర్ల్స్ సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లాలోని అన్ని పాఠశాల విద్యార్థిని విద్యార్థులను సమయత్వం చేసుకొని నవంబర్ రెండవ తేదీ ఉదయం 9 గంటలకల్లా కావలి తుమ్మలపెంట రోడ్డులోని ఎస్ ఆర్ టెన్నిస్ కోర్టులో హాజరు హాజరుకావాలని కోరారు. పోటీలకు వచ్చే విద్యార్థినీ విద్యార్థులు బయోడేటా డేట్ బర్త్ ప్రూఫ్, ఆధార్ కార్డును, తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు.వివరాల కోసం పిడి పి చిరంజీవి 9490247854, 9705005050 నెంబర్‌కు సంప్రదిం చాలని కోరారు.

పలువురికి సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి-కావలి:కావలి నియోజక వర్గంలోని 17 మంది బాధితులకు మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు కాబడిన సుమారు 24 లక్షల రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అంద జేశారు.ఆయనకు బాధితులు ధన్యవాదాలు తెలిపారు.

8న బంద్ విజయవంతం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ వ్యతిరేకిస్తూ నవంబర్ 8వ తేదీన బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు తెలియ జేశారు. మంగళవారం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ నాయకులతో సమావేశం నిర్వహించారు.. వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ వ్యతిరేకిస్తూ ఈనెల 8వ తేదీ కేజీ టు పీజీ వరకు విద్యాసంస్థల బందును విద్యా సంస్థల సహకరించి విజయవంతం చేయాలని ఆత్మకూరు ఎస్ఎఫ్ఐ కమిటీ పిలుపునివ్వడం జరిగిందని తెలియజేశారు. అనంతరం ఏడుగురు సభ్యులతో ఎస్ఎఫ్ఐ కన్వీనర్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా షేక్ ఖాదర్ బాషా , కో కన్వీనర్‌గా, ఎన్ చక్రి, సభ్యులుగా షేక్ ముజాఫర్, బి. కార్తీక్,, తౌషీద్, నానిలను ఎన్నుకున్నారు.

ఆర్థిక అక్షరాస్యత'పై సదస్సు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని కుర్రపల్లి బీసీ కాలనీ లో మంగళవారం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డ్ సౌజన్యంతో చైతన్య జానపద కళాబందంతో బ్యాంకు పథకాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి ప్రధానమంత్రి జీవన సురక్షిత అటల్ పెన్షన్ పథకాలపై అవగాహన కల్పిస్తూ విద్యా వ్యాపారం గహ రుణాలను తక్కువ వడ్డీకే ఆంధ్ర ప్రగతి బ్యాంక్ అందిస్తున్నామన్నారు. పొదుపు మహిళలకు ఎక్కువగా రుణాలు ఇచ్చి బ్యాంకు తోడ్పాటిస్తుందన్నారు. రైతులకు పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకొని రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీరో బ్యాలెన్స్ అకౌంట్లను బ్యాంకు మిత్ర దగ్గర ఓపెన్ చేయించుకోవచ్చుని, ఎటిఎం కార్డులు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ధనబాబు బ్యాంక్ మిత్ర గడ్డం వెంకటేష్ నాయబ్ రసూల్ కోఆర్డినేట్ అన్వర్ భాష ఖాతాదారులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, **DALAVAAY NATHAMUNI,** S/o DALAVAAY VARADA RAJULU (Old Name) Bearing Passport No.H7279067 resident of D.No.16-11-323,2nd Street, Near Ramalayam,Haranadhapuram, Nellore,SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **DALAVAI NADHAMUNI** S/o DALAVAI VARADA RAJULU NAIDU (New Name)